Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 81 హైదరాబాద్ శనివారం 11 - 11 - 2023 పేజీలు : 05 వెల : 04


Vindhya Health Care
Speciality Clinics & Laser Eye Hospital
Is CATARACT Blurring Your Vision ?
VISIT US TODAY!
Surgery Time is 10 Minutes or Less
Book Your Appointment
LANDLINE NO: 040-79636241, MOBILE : 9160854747
#13-94, 95, BESIDE JAAGRUTHI COLLEGE, MALAKAJGIRI, HYDERABAD.
DR. NAVANEETH SERVEY Cataract and Lasik Surgeon , Medical Retina Specialist
DR. TEJESWINI NESE M.B.B.S . (OSM), M.S.OBG (GANDHI) Gynaecologist, Obstetrician and Fertility Specialist
DR. RAHULKURAGANTI Orthopedic Surgeon

# ముగిసిన నామినేషన్ల ఘట్టం

- చివరి రోజున భారీగా నామినేషన్ల దాఖలు
- 13న నామినేషన్ల పరిశీలన 15 వరకూ విత్ డ్రాకు అవకాశం
- ఈ నెల 30న పోలింగ్ వచ్చే నెల 3న ఎన్నికల ఫలితాలు

హైదరాబాద్, తెలంగాణ వీణ : రాష్ట్రంలో నామినేషన్ల తొలి అంకెం ముగిసింది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. గడువులోపు సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయం లో నామినేషన్ వేసేందుకు లైన్ లో ఉన్న అభ్యర్థులను అధికారులు అనుమతించారు. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చివరి రోజు నామినేషన్లు దాఖలు కావడంతో 119 నియోజకవర్గాలలో మొత్తం 2500కు పైగా నామినేషన్లు దాఖలు అయినట్టు తెలుస్తోంది. అయితే ఇంకా అధికారికంగా మొత్తం ఎన్ని నామినేషన్లు దాఖలు జరిగిందో వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది. అత్యధికంగా గజ్వేల్, మేడ్చల్ నియోజకవర్గాలలో నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం. కాగా ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకూ విత్ డ్రాకు అవకాశం ఉంది. ఈ నెల 30న పోలింగ్ జరగనుండగా, వచ్చేనెల 3న ఫలితాలు విడుదల కానున్నాయి. మరోవైపు, బీఫామ్ సమర్పణకు సైతం గడువు ముగిసింది. బీ – ఫామ్ సమర్పించని అభ్యర్థులను ఎన్నికల సంఘం స్వతంత్ర్య అభ్యర్థులుగా ప్రకటించనుంది. అలాగే, నామినేషన్లు వేసిన సమయంలో వందకు పైగా అభ్యర్థులు అఫిడవిట్స్ సమర్పించలేదు. వీరికి రిటర్నింగ్ అధికారులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అధికార బీఆర్ఎస్ 119 నియోజకవర్గాల్లో ముందుగానే ప్రకటించిన అభ్యర్థులకు బీఫామ్స్ లను అందచేసింది. కాగా కాంగ్రెస్ 118 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టగా పొత్తుల్లో భాగంగా ఒక స్థానాన్ని సీపీఐకు కేటాయించింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి శుక్రవారం కామారెడ్డిలో నామినేషన్ వేశారు. గురువారం రాత్రి కాంగ్రెస్ తుది జాబితా విడుదల చేయగా, బీజేపీ శుక్రవారం ఉదయం అభ్యర్థుల తుది జాబితాను ఖరారు చేసింది. 8 స్థానాలు జనసేనకు కేటాయించగా 111 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. కాగా, ఈ జాబితాలోనూ గందరగోళం నెలకొంది. చివరి నిమిషంలో ఇద్దరు అభ్యర్థులను మార్చింది. నామినేషన్ల దాఖలుకు మరికొద్దిసేపట్లో సమయం ముగుస్తుందనగా వేములవాడ, సంగారెడ్డి అభ్యర్థులను మార్పు చేసింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తి కావడంతో ఇక అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో దూకుడును కొనసాగించనున్నారు. ఈ సారి ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అన్ని ప్రధాన పార్టీలు అమీ తుమీ తేల్చుకునే పనిలో పడ్డాయి. వ్యూహాత్మకంగా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఓటర్ల మనసు గెలుచుకునే పనిలో పడ్డారు.

**వేములవాడ అభ్యర్థిగా మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావు, సంగారెడ్డి అభ్యర్థిగా పులిమామిడి రాజును ఆ పార్టీ ప్రకటించింది. తొలుత వేములవాడ అభ్యర్థిగా తుల ఉమ, సంగారెడ్డి అభ్యర్థిగా దేశ్‌పాండేను బీజేపీ ప్రకటించి చివరి నిమింలో మార్పులు చేసింది. అటు, కాంగ్రెస్ పార్టీలో సైతం చివరి రోజు నామినేషన్లలో గందరగోళం నెలకొంది. పటాన్ చెరు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధుకు తొలుత టికెట్ కేటాయించగా, టికెట్ ఆశించిన కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు ఆందోళనకు దిగారు. సీనియర్ నేత దామోదర రాజనర్సింహ సైతం దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తుది జాబితాలో కాటా శ్రీనివాస్ గౌడ్ కు అవకాశం కల్పించారు. దీంతో అసంతృప్తికి గురైన నీలం మధు బీఎస్పీ తరపున నామినేషన్ వేశారు.**





# ఆశావాహుల భంగపాటు

- కొంతమందికి నిరాకరణ
- మరికొందరికి ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి
- బీఎస్పీలో చేరిన నీలం మధు
- స్వతంత్రంగా పోటీలో తుల ఉమ
- నామినేషన్ల వేయకుండా ఉన్నవారిపైనే అనుమానాలు
- ఇంటర్నల్ రాజకీయాలపై ఆయోమయం
- వనపర్తిలో చిన్నారెడ్డి, మిర్యాలగూడ రమేశ్ రెడ్డి సపోర్టుపై ఇతర పార్టీల ఆశలు
- సంగారెడ్డిలో దేశ్‌పాండే కోసం బీఆర్ఎస్ ప్లాన్
- తుంగతుర్తిలో అద్దంకి దయాకర్ కోసం వెయిటింగ్
- నారాయణఖేడ్‌లో మారిన హస్తం బీఫాం

హైదరాబాద్, తెలంగాణ వీణ : నామినేషన్ల ఘట్టం ముగిసే వరకు టికెట్ల కోసం శతవిధాలుగా యత్నించిన ఆశావహులకు చివరకు భంగపాటు తప్పలేదు. ఇలా యత్నించిన వారిలో పలువురు టికెట్ల కేటాయించడానికి ఆయా పార్టీల అధిష్టాన వర్గాలు ససమేరా అన్నాయి. ఇక కొంత మంది నేతలకు టికెట్లు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కు తీసుకున్నాయి. దీంతో నామినేషన్ల దాఖలు చివరి రోజైన మిగతా 2లో..

# సీఎం కేసీఆర్ ను విమర్శించే హక్కు సిద్ధరామయ్యకు లేదు

- దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కు బీసీ కులగణన చేసే ధైర్యం చేయలేదు
- ఒక్క బీసీకి టికెట్ ఇవ్వని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సిద్ధరామయ్య, బీసీ డిక్లరేషన్ ప్రకటించడం హాస్యాస్పదం
- కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలపడం తప్పా వేరే మార్గం లేదు
- బీసీల టికెట్లు ఇతరులకు అమ్ముకున్న కాంగ్రెస్
- బీసీల రాజకీయ భవిష్యత్తుకు రేటు కట్టి వందల కోట్లకు రేటెంత రెడ్డి టికెట్లు అమ్మకున్నారు
- బీసీల రాజకీయ జీవితాలకు కాంగ్రెస్ సమాధి కడుతోంది
- టికెట్ ఇవ్వలేదన్న మనస్థాపంతో బీసీ నాయకుడు కాసుల బాల్ రాజు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు
- కాసుల బాల్ రాజును పరామర్శించే మానవత్వం లేని మనిషి రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2లో..




## ఎంఎల్ఆర్ఐటీలో ఇషాకు ఘన సత్కారం



హైదరాబాద్: ఆసియా క్రీడల్లో ఒక స్వర్ణం సహా నాలుగు పతకాలు సాధించిన తొలి భారత మహిళా షూటర్ ఇషా సింగ్‌ను ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఎంఎల్ఆర్ఐటీలోని ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంను ఇషా సందర్శించి, అక్కడి టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, షూటింగ్, ఫెన్సింగ్ క్రీడాకారులతో సరదాగా ముచ్చటించింది. ఈ సందర్భంగా వర్ధమాన క్రీడాకారులు ఇషాను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. ప్రధాన టోర్నమెంట్లలో ఒత్తిడిని ఎలా తట్టుకుంటావు? ఏ విధంగా సాధన చేస్తావు? వంటి పలు ప్రశ్నలకు ఇషా వారికి సమాధానాలు ఇచ్చింది. అనంతరం ఇషాను లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీన్ రాధిక కలిసి సన్మానించారు.

# చివరి క్షణంలో ఊహించని ట్విస్టులు



- అభ్యర్థులను మార్చిన కాంగ్రెస్, బీజేపీ
- నీలం మధుకు హ్యాండిచ్చిన కాంగ్రెస్
- సంగారెడ్డి, వేములవాడ అభ్యర్థులను మార్చిన కమలం ఖంగుతిన్న నేతలు
- సంతృప్తితో రగిలిపోతున్న ఇరుపార్టీల నేతలు

హైదరాబాద్, తెలంగాణ వీణ : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసే సమయం వరకు కూడా కొంత మంది అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఊహించని ట్విస్ట్‌లు ఇచ్చాయి. పలు నియోజకవర్గాల్లో తొలత ప్రకటించిన అభ్యర్థులకు కాకుండా ఇతరులకు బీ ఫామ్ లను అందచేసింది. ఇది ఇరుపార్టీల్లో తీవ్ర గందరగళాన్ని సృష్టించాయి. ఫలితంగా పలువురు నేతలు ఖంగుతిన్నారు. చివరి క్షణంలో బీఫామ్ చేరడంతో ఇరుపార్టీల్లోనూ నేతలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముందుగా టికెట్ ఇచ్చిన వారికి ఆఖరి నిమిషం వరకూ బీ ఫాం ఇవ్వకుండా ఆఖర్లో ఏకంగా అభ్యర్థినే మార్చేశాయి. బీజేపీ సంగా రెడ్డి, వేములవాడ అభ్యర్థులను మార్చేసింది. ముందుగా మిగతా 2లో..



**దీపావళి పండగ సెలవు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఇచ్చిన ప్రకటన ప్రకారం నవంబర్ 12వ తేదీని దీపావళి సెలవుగా ప్రకటించగా... ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ తేదీని మారుస్తూ ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. తాజా ఉత్తర్వుల ప్రకారం దీపావళి సెలవును నవంబర్ 13కు మార్చింది. ఈ మేరకు శుక్రవారం తాజాగా ఉత్తర్వులు విడుదల అయ్యాయి.నవంబరు 11వ తేదీన రెండో శనివారం కాగా... ఆదివారం (నవంబర్ 12) ఆ మరుసటి రోజు సోమవారం (నవంబర్ 13)తో కలుపుకుని వరుసగా 3 రోజులు పాటు సెలవులు రానున్నాయి.**

హైదరాబాద్, తెలంగాణ వీణ

# తొలి అంకం పూర్తి

**ముగిసిన నామినేషన్ల స్వీకరణ**
**ఆఖరి నిమిషంలో దాఖలు చేసిన అభ్యర్థులు**

హైదరాబాద్, తెలంగాణ వీణ, అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా తొలి అంకం ముగిసింది. ఎన్నికల బరిలో నిలిచేందుకు కీలక ఘట్టమైన నామినేషన్ల దరఖాస్తు ప్రక్రియ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు పూర్తయింది. రాష్ట్రంలో ఈనెల 30 తేదీన జరగనున్న ఎన్నికలకు అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కొన్ని నియోజకవర్గాలలో బహుముఖ పోటీ జరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల తుది జాబితాలు కూడా విడుదల చేయగా, నామినేషన్ల దాఖలుకు ఈరోజు చివరి రోజు కావటంతో నామినేషన్లు పోటెత్తాయి. ఈ మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఈనెల 15తో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. ఈనెల 30న పోలింగ్ నిర్వహిస్తారు. కాగా నిన్నటి వరకు 119 నియోజకవర్గాలకు 1,133 మంది అభ్యర్థులు 1169 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చివరి రోజు నామినేషన్లు దాఖలు కావడంతో 119 నియోజకవర్గాలలో మొత్తం 2500కు పైగా నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం. చివరి రోజు ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయో అర్ధరాత్రి వరకు తెలిసే చాన్స్ ఉంది. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు ఆర్వో కార్యాలయాల వద్ద కోలాహలం కనిపించింది. ఇంకా అధికారికంగా మొత్తం ఎన్ని నామినేషన్లు దాఖలు జరిగిందో వెల్లడించలేదు. అత్యధికంగా గజ్వేల్, మేడ్చల్ నియోజకవర్గాలలో నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం. గజ్వేల్, మేడ్చల్ నియోజకవర్గం రైతులు ఎన్నికలలో నామినేషన్లు దాఖలు చేశారు. కామారెడ్డి ఎన్నికల బరిలో నిలిచిన సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ నుండి రేవంత్ రెడ్డి, గజ్వేల్ లో సీఎం కేసీఆర్ పై బీజేపీ నేత ఈటల రాజేందర్ పోటీ చేస్తున్నారు. కామారెడ్డిలో ఆఖరి నిమిషంలో రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తి కావడంతో ఇక అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో దూకుడును కొనసాగించనున్నారు. ఈ సారి ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అన్ని ప్రధాన పార్టీలు అమీ తుమీ తేల్చుకునే పనిలో పడ్డాయి.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



తెలంగాణవీణ , మేడ్చల్ ప్రతినిధి : మేడ్చల్ జిల్లా టిడిపి అధ్యక్షుడు కుతాడి రవీందర్ మల్కాజ్ గిరి ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయనతోపాటు కుతాడి రవీందర్ అనుచరులు, అభిమానులు, జిల్లా కాంగ్రెస్ నేతల చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు .ఈసందర్భగా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కుతాడి రవీందర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్ నిహారిక గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి

ఇల్లంతకుంట, తెలంగాణ వీణ : మండలంలోనీ నర్సక్క పేట్, గాలిపల్లి, తాళ్లపల్లి, పత్తి కుంట పల్లి, కేశన్న పల్లె,ఆరెపల్లి, రేపాక, తాళ్లళ్లపల్లి గ్రామాల్లో బిజెపి పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ లు విశ్వాస ఘాతక పార్టీలని, ఆ పార్టీలను నమ్మితే నట్టేట మునిగినట్టేనని, మోసం చేయడంలో ఆ పార్టీలు దిట్టలాంటివన్నరు. ప్రజల ఆశయాలు ఆకాంక్షల కోసం , మానకొండూరు అభివృద్ధి కోసం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీలో చేరితే నా మనోభావాలను ఏనాడూ గుర్తించలేదని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరిన పట్టించుకోలేదన్నారు. మాజీ శాసనసభ్యునిగా కనీస గౌరవం ఇవ్వకుండా, అనేక విషయాల్లో నన్ను బిఆర్ఎస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అవమానించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఉనికిని కోల్పోయి , అధికారం కోసం టిడిపి ముసుగు వేసుకుందన్నారు. ప్రజలను పట్టించుకోకుండా, రాజకీయాలే పరమావధిగా జీవించే ఆ రెండు పార్టీల అధర్మ తీరును ఎండగట్టడానికి , ధర్మం వైపు నడిచే బిజెపి పార్టీ మానకొండూరు నియోజకవర్గ అసెంబ్లీఅభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగడం జరిగిందన్నారు. మానకొండూరు నియోజకవర్గం నుండి రెండుసార్లు ఓడిపోయా, ఈసారైనా గెలిపించాలని రెండు చేతులు జోడించి వేడుకుంటునన్నారు. ప్రజా ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా, మానకొండూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేసే నన్ను సాదుకుంటారో సంపుకుంటారో ఇక్కడి ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పదేళ్ల నుండి ఎమ్మెల్యేగా ఉన్నా రసమయి బాలకిషన్ కు నియోజకవర్గ అభివృద్ధి కంటే సొంత అభివృద్ధి ముఖ్యమైందన్నారు. నియోజకవర్గ వెనుకబాటుకు ప్రధాన కారణం బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రసమయి అని విమర్శించారు. కాంగ్రెస్ టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న కవంపల్లి సత్యనారాయణ పచ్చి రాజకీయ అవకాశవాది అన్నారు . సత్యనారాయణకు కు ఉన్న ఏకైక ఆశయం ఎమ్మెల్యే పదవి, ఆయన ఆశయం ఆకాంక్ష ను నెరవేర్చుకోవాలన్న తపన ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనపై లేకపోవడాన్ని ప్రజలందరూ గ్రహించాలన్నారు. ఉంటే తనకు తెలిసిన వైద్య వృత్తితో ఇక్కడే ఉండి ప్రజలకు సేవ చేసేవారని ఆయన విమర్శించారు. అందుకే బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలను, వారి అభ్యర్థులను, ఆ పార్టీల పథకాలు ఉచిత హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. అందుకే ఒక్కసారి ఇక్కడ బిజెపికి అవకాశం ఇచ్చి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్,గుంటి మహేష్, పున్ని సంపత్, వజ్జెపల్లి శ్రీకాంత్, తిప్పరాపు శ్రవణ్,రొండ్ల మధుసూదన్ రెడ్డి,కమల్ల ఎల్లన్న,మ్యాకల మల్లేశం,దేశెట్టి శ్రీనివాస్, సుదగోని నారాయణ, మామిడి శేఖర్, మామిడి హరీష్, సుదగోని శ్రీకాంత్ లు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎమ్మార్పీఎస్ అంతిమ పోరాటానికి హైదరాబాదుకు ప్రధాని నరేంద్రమోదీ రాక



బీరుపూర్, తెలంగాణ వీణ: బీరుపూర్ మండల కేంద్రంలో నవంబర్ 11న హైదరాబాదులో నిర్వహించే మాదిగల మహవిశ్వరూప సభ కర పత్రాన్ని బీరుపూర్ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఎం.ఎస్.పి జిల్లా కో–ఆర్డినేటర్ బెజ్జంకి సతీష్ మాదిగ మాట్లాడుతూ నవంబర్ 11న మాదిగల విశ్వరూపం మహాసభకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ హైదరాబాద్ రానున్నారు. ఎస్సి వర్గీకరణ పోరాటం గత 29 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ, మాదిగ ఉపకులాల బిడ్డలందరి ఆశయం నెరవేరే సమయ అసన్నం కావడంతో మాదిగ బిడ్డలందరు భారీ సంఖ్యలో హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కు శనివారం నేడే తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల్ ఇంచార్జి మీసాల చంద్రయ్య మాదిగ, బీరుపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కోనపల్లి గంగాధర్ మాదిగ, పుడూరి లక్ష్మణ్ మాదిగ, సుద్దాల తిరుపతి, పుడూరి నరేష్, పుడూరి నర్సయ్య, పుడూరి రవి, పుడూరి తిరుపతి మాదిగ, పుడూరి లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాహుల భంగపాటు

మొదటిపేజీ తరువాయి..
శుక్రవారం పలు పార్టీల్లో తీవ్ర గందరగోళం ఏర్పడింది. దీంతో చివరి నిమిషం వరకు అభ్యర్థులు ఎవరన్నది...ఎవరికి అంతుపట్టలేదు. ఇది ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలో నెలకొంది. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా అధికార బీఆర్ఎస్ పార్టీ రెండు నెలల ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసి అధికారికంగా ప్రకటించింది. వారికి బీ ఫారాలను కూడా అందజేసింది. టికెట్లు రాని ఆశావహుల నుంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. వారితో నేరుగా మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు సంప్రదింపులు జరిపారు. వారికి అన్ని విధాలుగా నచ్చచెప్పడంతో ఆశావహుల్లో చాలా మంది నేతలు మెత్తబట్టారు. అయినప్పటికీ కొందరు నేతలు దారికి రాకపోవడంతో కేసీఆర్ రంగ ప్రవేశం చేసి మంతనాలు చేశారు. దీంతో అన్ని పార్టీల కంటే ముందుగానే గులాబీ పార్టీలో అసంతృప్తుల బెడద లేకుండా పోయింది. అలాగే టికెట్లు రాని నేతలు కూడా ఎక్కడా రెబల్స్ గా రంగ ప్రవేశం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. దీంతో గులాబీ పార్టీల అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లను దాఖలు చేశారు. కానీ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చివరి రోజు వరకు లాస్ట్ జాబితాలను ప్రకటించలేకపోయాయి. మొదట్లో ప్రకటించిన అభ్యర్థులను కూడా చివరి నిమిషంలో మార్పులు చేశారు. వారికే బీ ఫారాలను కూడా అందజేశారు. దీంతో అసలు అభ్యర్థులు ఎవరన్నది ఆయా పార్టీల నేతలకు కూడా కొన్ని గంటల వరకు తెలియలేదంటే.....ఎంత గందరగోళం నెలకొందో ఊహించ వచ్చు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో ఈ కుదుపు మరింత ఎక్కువగా కనిపించింది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిగా ముందుగా సురేష్ షెట్కార్ ను ఖరారు చేసింది. కానీ చివరి నిమిషంలో బీ ఫామ్ ను సంజీవ్ రెడ్డికి అందజేసింది. ఈ నియోజకవర్గం టికెట్ కోసం ఇద్దరు నేతలు తీవ్ర స్థాయిలో యత్నించారు. దీంతో పార్టీ అధిష్టానం దిగొచ్చి వారితో చర్చలు జరిపింది. ఇందులో భాగంగా సంజీవ్ రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి నిలవడానికి షెట్కార్ కూడా అంగీకరించారు. ఇక షెట్కార్ కు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పిస్తామని పార్టీ అధిష్టానం స్పష్టమైన హామీ ఇచ్చింది. దీంతో సంజీవ్ రెడ్డికి లైన్ క్లియర్ కావడంతో ఆయన అగమేఘాలపై నామినేషన్ దాఖలు చేశారు. ఇక తుంగతుర్తిలో చివరి నిమిషం వరకు తనకే టికెట్ వస్తుందని ఆశించిన పార్టీ సీనియర్ నాయకుడు అద్దంకి దయాకర్ కు రిక్త హస్తమే లభించింది. ఆయన స్థానంలో కాంగ్రెస్ అధిష్టానం మందుల స్యామెల్ కు అవకాశం కల్పించింది. దీంతో అద్దంకి తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఆయనకు గాలం వేయాలని బీఆర్ఎస్ పార్టీ యత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. అలాగే వనపర్తిలో చిన్నారెడ్డి, మిర్యాలగూడ రమేశ్ రెడ్డిలకు సైతం టికెట్లు దక్కలేదు. దీంతో వారు సైలెంట్ గా ఉంటున్నారు. వారి సపోర్టుపై ఇతర పార్టీల నాయకులు గంపెడు ఆశలు పెట్టుకున్నట్లుగా తెలుస్తోంది. ఇక పటాన్ చెరువు అభ్యర్థిగా ముందుగా ప్రకటించిన నీలం మధు స్థానంలో బీ ఫాం ను కాటం శ్రీనివాస్ గౌడ్ కు అందజేసింది. దీంతో నీలం మధు బీఎస్ పి నుంచి బరిలో నిలచారు. అలాగే బీజేపీ కూడా వేముల వాడ, సంగారెడ్డి నియోజకవర్గాల అభ్యర్థులను మార్చింది. వేముల వాడకు ముందుగా తొలుత తుల ఉమ పేరను ప్రకటించింది. చివరి నిమిషంలో మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్ రావును ప్రకటించింది. దీంతో తుల ఉమ కంటతడి పెట్టారు. బీసీ మహిళలకు పార్టీలో గౌరవం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ బరిలో తాను కచ్చితంగా ఉంటానని.. బీజేపీ బీసీ, మహిళా నినాదం అంతా బోగస్ అని పార్టీని విమర్శించారు. అభ్యర్థిని మార్చినట్లు కనీసం సమాచారం కూడా తనకు ఇవ్వలేదని వాపోయారు. సంగారెడ్డి నియోజకవర్గం అభ్యర్థిగా ముందుగా బీజేపీ అధిష్టానం దేశ్ పాండే రాజేశ్వరరావును ప్రకటించింది. కానీ చివరి నిమిషంలో పులిమామిడి రాజుకు బీ ఫాం ఇచ్చింది. దీంతో దేశ్ పాండే రాజేశ్వరరావు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఊహించని ఘటనపై నిర్ఘాంతపోయారు. ఆయన స్వతంత్ర్య అభ్యర్థిగా రంగంలోకి దిగాలని చివరి నిమిషం వరకు యత్నించారు. కానీ పార్టీ నేతలు సర్ది చెప్పడంతో తిరికి వెనక్కి వెళ్లిపోయారు. మరి వీరంతా ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తారా? లేక చేయి ఇస్తారా? అన్నది ప్రస్తుతం అనేక అనుమానాలకు తావిస్తోంది.

# సీఎం కేసీఆర్ ను విమర్శించే హక్కు సిద్దరామయ్యకు లేదు



నిజామాబాద్ : తెలంగాణను దేశంలోని నంబర్ వన్ గా తీర్చిదిద్ది అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎం కేసీఆర్ ను విమర్శించే హక్కు కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు లేదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు తేల్చి చెప్పారు. కర్నాటకలోలా కాకుండా ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర సీఎం కేసీఆర్ ది అని, మెనిఫెస్టోలో చేర్చని హామీలను కూడా అమలు చేసి చూపించారని స్పష్టం చేశారు. గొప్ప రాష్ట్రమైన కర్నాటకలో నాయకత్వ సంక్షోభం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ వంటి రాష్ట్రాలకు వచ్చే ముందు ఇక్కడి స్థితిగతులన్నింటినీ తెలుసుకొని రావాలని సిద్దరామయ్యకు సూచించారు. అనేక పథకాలతో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఉమ్మడి ఒక్క సీటును కూడా బీసీలకు కేటాయించని నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు.బీసీల భావోద్వేగాలను గౌరవిస్తూ అందరినీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదరిస్తోందని తెలిపారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండడం వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు పరిసర జిల్లాల అభివృద్ధిలో దూసుకుపోతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇటివంటి సందర్భంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్దరామయ్య కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారని విమర్శించారు. బీసీ డిక్లరేషన్ చాలా సత్యదూరంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో పడేయడం తప్పా వేరే మార్గమే లేదని విమర్శించారు. అప్పుడే తెలంగాణ మరింత ముందుకు సాగుతుందని అన్నారు.జిల్లాకు చెందిన అనేక మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్రానికి సేవలు అందించారని, అయినప్పటికీ జిల్లాకు చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. 2018 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 8 జనరల్ సీట్లలో కాంగ్రెస్ పార్టీ నాలుగు సీట్లను బీసీలకు కేటాయించిందని గుర్తు చేశారు. మరీ ఈ ఎన్నికల్లో రేటెంత రెడ్డి గాంధీ భవన్ లో గాడ్సేలా దూరిన తర్వాత బాన్సువాడలో బీసీ నాయకుడు కాసుల బాల్ రాజు టికెట్ ను ధనవంతుడైన ఏనుగు రవీందర్ రెడ్డికి అమ్ముకున్నారని, ఎల్లారెడ్డి, ఆర్మూర్, బాల్కొండ టికెట్ ను బీసీలకు అవకాశం ఇవ్వకుండా ఇతరులకు టికెట్లు ఇచ్చారని వివరించారు. దాదాపు 10–15 మంది బీసీ ల నాయకుల రాజకీయ భవిష్యత్తుకు రేటు కట్టి వంద లాది కోట్లకు టికెట్లను కాంగ్రెస్ అమ్ముకుందని తెలిపారు. రేటెంత రెడ్డి పోటీ చేస్తున్నారన్న కారణంతో కామారెడ్డి నుంచి మైనారిటీ అయిన షబ్బీర్ అలీని నిజామాబాద్ కు తరిమేశారని స్పష్టం చేశారు. టికెట్ రాలేదన్న మనస్థాపంతో కాసుల బాల్ రాజు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని, కామారెడ్డి వరకు వచ్చిన రేవంత్ రెడ్డి కనీసం పరామర్శించలేని మానవీయకోణం లేకపోవడం దురదృష్టకరమన్నారు. బీసీల రాజ కీయ జీవితాలకు సమాధి కడుతూ టికెట్లు అమ్ముకుంటున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఎన్నికలకు ముందే టికెట్లను వందల కోట్లకు అమ్ముకున్న వ్యక్తి నడిపించే పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే మొత్తం తెలంగాణను గంపగుత్తగా అమ్ముతారు తప్పా ప్రజల గురిం చి కాంగ్రెస్ నాయకులు ఆలోచించబోరని అన్నారు. గతంలో కాంగ్రెస్ భయానక పాలనను ప్రజలు ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని కోరారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని దౌర్భాగ్యమైన స్థితిలో ఉంటే అక్కడి సీఎం సిద్దరామయ్య మన రాష్ట్రానికి వచ్చి బీసీలకు ఏం చేయాలో మన సీఎం కేసీఆర్ కు పాఠాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీ బీసీల కోసం దాదాపు రూ. 45 వేల కోట్లను ఖర్చు చేసిందని వివరించారు. ఇంత పెద్ద ఎత్తున బీసీ సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వైపు ఉంటామా లేదా రాజకీయంగా, విద్యాపరంగా, ఆత్మగౌరవం పరం గా అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉంటామా అన్నది ఆలోచించాల్సిన సందర్భం వచ్చిందన్నారు.దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ బీసీ జనాభా లెక్కలు తీసే ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకెళ్లి సీఎం కేసీఆర్ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనగణన చేపట్టాలని కోరినా కూడా ఒక్క అడుగు కూడా ముందుకు వేయని దౌర్భాగ్యమైన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.

# చివరి క్షణంలో ఊహించని ట్విస్టులు

మొదటిపేజీ తరువాయి..
సంగారెడ్డి నియోజకవర్గం అభ్యర్థిగా దేశ్ పాండే రాజేశ్వరరావును ప్రకటించింది. కానీ చివరి నిమిషంలో పులిమామిడి రాజుకు బీజేపీ బీ ఫాం ఇచ్చింది. దీంతో దేశ్ పాండే రాజేశ్వరరావు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఊహించని ఘటనపై నిర్ఘాంతపోయారు. దు:ఖం, ఆవేదన ఆపుకోలేక పోయిన ఆయన ఏకంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి ఫోన్ చేసి వెక్కి వెక్కి ఏడ్చేశారు. ఫోన్లోనే వెక్కి వెక్కి ఏడుస్తూ.. తనకు బీ ఫామ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని రాజేశ్వరరావు కిషన్ రెడ్డిని హెచ్చరించారు. నీ పేరు మీద సచ్చిపోతా...... నువ్వు నన్ను మోసం చేసినవ్ నన్నెందుకు పిలిచినవ్. ఆఫీస్ కి బీ ఫాం పంపిస్తున్నా. నామినేషన్ వేసుకో అని ఎందుకు చెప్పావని ఫోన్ లోనే కిషన్ రెడ్డిపై ఆయన భగ్గుమన్నారు. నేను పార్టీకి ఏం అన్యాయం చేసినా అని నిలదీశారు. నాకు బీ ఫాం ఇయ్యకపోతే సచ్చిపోతా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటికి నామినేషన్ వేసేందుకు ఇంకొంత సమయం ఉండటంతో దేశ్‌పాండే రాజేశ్వరరావు రిటర్నింగ్ కార్యాలయం ముందు నిరసకు దిగారు. అయితే పార్టీ నేతలకు ఆయనకు సర్ధిచెప్పడంతో అవమానభారంతో తిరిగి వెళ్లిపోయారు. అలాగే ఆఖరి నిమిషంలో వేములవాడ అసెంబ్లీ టికెట్‌ను కూడా బీజేపీ మార్చేసింది. తొలుత వేములవాడ బీజేపీ అభ్యర్థి పేరు తుల ఉమ ఉండగా చివరి నిమిషంలో మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్ రావును ప్రకటించింది. దీంతో తుల ఉమ కంటతడి పెట్టారు. బీసీ మహిళలకు పార్టీలో గౌరవం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ బరిలో తాను కచ్చితంగా ఉంటానని.. బీజేపీ బీసీ, మహిళా నినాదం అంతా బోగస్ అని పార్టీని విమర్శించారు. అభ్యర్థిని మార్చినట్లు కనీసం సమాచారం కూడా తనకు ఇవ్వలేదని వాపోయారు.

### కాంగ్రెస్ లో కూడా ఇదే ట్విస్ట్

ఇటు కాంగ్రెస్ పార్టీలో కూడా ఆఖరి నిమిషంలో ట్విస్ట్ లు చోటు చేసుకున్నాయి. సూర్యాపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించిన పటేల్ రమేశ్ రెడ్డికి నిరాశ ఎదురైంది. అక్కడ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ఖరారు చేసింది. టికెట్ దక్కనందుకు గానూ పటేల్ రమేశ్ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు అందరూ ఏడ్చారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే తమను అన్యాయం చేశారని బోరున ఏడ్చారు. మరోవైపు పటేల్ రమేశ్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు రెడీ అవుతున్నారు. సూర్యాపేటలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు.పటాన్ చెరు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధుకు తొలుత టికెట్ కేటాయించగా చివరి నిమిషంలో కాటా శ్రీనివాస్ గౌడ్ కేటాయించింది.

# కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేలా ఉంది

**బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంది**
**మైనార్టీల కులగణన అవసరం లేదు**
**మైనార్టీలను బీసీ కులగణనలో చేర్చుతామనడం సమంజసం కాదు**
**ఈ ప్రతిపాదనను కాంగ్రెస్ వెంటనే విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్**

కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. ఇది పూర్తిగా బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉందని ఆరోపించారు. మైనార్టీల కుల గణన అవసరం లేదన్నారు. మైనార్టీలను బీసీ కులగణనలో చేర్చుతామనడం ఎంతమాత్రం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదనను కాంగ్రెస్ వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీలను, బీసీలను నష్టపరిచే విధంగా కాంగ్రెస్ డిక్లరేషన్ ఉందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మరో పనికి మాలిన డిక్లరేషన్ చేసిందని మండిపడ్డారు . వారిని బీసీల్లో చేర్చితే మైనార్టీలకు అందజేసే సంక్షేమం ఆగిపోతుందన్నారు. బీసీలకు, మైనార్టీలకు తగాదా పెట్టాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఓట్ల కోసం కాంగ్రెస్ చిచ్చుపెట్టే రాజకీయం చేస్తోందన్నారు. రాజ్యాంగపరంగా మైనార్టీలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయన్నారు. మైనార్టీల హక్కులు కొల్లగొట్టేలా కాంగ్రెస్ డిక్లరేషన్ కుట్ర తెరపైకి తెచ్చిందన్నారు. ఈ డిక్లరేషన్ పూర్తిగా లోపభూయిష్టంగా ఉందన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ ఇలాంటి తప్పుడు వాగ్ధానాలు ఇచ్చిందని విరుచుకుపడ్డారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ మైనార్టీలకు ఏం చేసింది? అని ప్రశ్నించారు. ఈ వ్యవధిలో కాంగ్రెస్ కేవలం రూ.930 కోట్లు మాత్రమే మైనార్టీలకు కేటాయించిందన్నారు. కానీ సీఎం కేసీఆర్ గత పదేళ్లలో మైనార్టీలకు రూ.10 వేల కోట్లు కేటాయించారన్నారు. కాంగ్రెస్ కంటే పది రెట్లు ఎక్కువ నిధులు మైనార్టీలకు కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. 2 లక్షలకు పైగా ముస్లిం బిడ్డలకు షాదీముబారక్ ఇచ్చామన్నారు. జనాభా గణన చేయాలంటే బీసీల లెక్కలు ముందు తేల్చాలని డిమాండ్ చేశారు. బీసీల విషయంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఆయన మండిపడ్డారు.

### గులాబీకీ చేరిన కాంగ్రెస్ నేతలు

కాంగ్రెస్ నేత సింగిశెట్టి జగదీష్ తో పాటు పలువురు బీజేపీ నేతలు కేటీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో అరాచక రాజకీయం జరుగుతోందన్నారు. ప్రదానంగా ఆర్థిక తీవ్రవాదం నడుస్తోందని ఆరోపించారు. ఇష్టానుసారంగా టికెట్లు అమ్ముకుంటున్నారని విర్శించారు. కేసీఆర్ ను ఓడించేందుకు పెద్ద యెత్తున కాంగ్రెస్, బీజేపీ నుంచి అగ్ర నేతలు వస్తున్నారన్నారు.తెలంగాణ కున్న ఒకే ఒక గొంతుక కేసీఆర్ ను ఖతం చేసేందుకు ఢిల్లీ నుంచీ హైదరాబాద్ వస్తున్నారన్నారన్నారు.





తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా...

# హైదరాబాద్

## బీజేపితోనే అభివృద్ధి సాధ్యం - రాంచంద్ రావు



తెలంగాణవీణ , మల్కాజిగిరి; బీజేపీ ద్వారనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఎన్, రాంచందర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా నియోజకవర్గంలోని అల్వాల్ సర్కిల్ అంజనాపురి కాలనీ, జ్యోతినగర్, వేంకటేశ్వర కాలనీ, చంద్ర నగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదిస్తే నియోజవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా ప్రజా సేవను అందిస్తానన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దని బీజేపీనే గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి కోక న్వీనర్ మల్లికార్జున్ గౌడ్, తాళ్ల వినయ్, శంకర్, అజయ్ రెడ్డి, మోయి సుజాత, శ్రీనివాస్, రామ్మోహన్ గౌడ్, ఉదయ్, మహేష్, రాజిరెడ్డి, గోపి, స్థానిక కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెరుపు వేగంతో దూసుకుపోతున్న బీఎల్ఆర్



తెలంగాణ వీణ , ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గంలో గత నెల రోజులుగా కంటిమీద కునుకు లేకుండా, గెలుపే లక్ష్యంగా, అన్ని డివిజన్లలో భారీ ఎత్తున ప్రచారం చేస్తూ, ప్రజల మద్దతు కూడగట్టుకుంటూ, మెరుపు వేగంతో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారంలో భాగంగా ఈరోజు ఉప్పల్ డివిజన్, సరస్వతీ నగర్, రాజు నగర్, సూర్యనగర్, లక్ష్మారెడ్డి కాలనీ, హనుమసాయి కాలనీ, విజయపురి కాలనీల ప్రజలందరినీ ఆత్మీయంగా కలుస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, వాటికి తగిన హామీలిస్తూ, మేనిఫెస్టోను వివరిస్తూ, చిరు వ్యాపారుల్ని కలుస్తూ, ఇస్త్రీ చేస్తూ, పండ్లమ్ముతు వినూత్నంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఉప్పల్ డివిజన్ ప్రజలు బండారి లక్ష్మారెడ్డి పై దారిపొడవునా గులాబీ పూలు జల్లుతూ, పూలదండలు వేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ, మహిళలు మంగళ హారతులిస్తూ, కేటీఆర్, బిఎల్ఆర్, ప్లకార్డుల ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం పలికారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసమే ప్రకటించిన అమలుకాని ఆరు హామీలను తెలంగాణ ప్రజలు నమ్మరంటూ, సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు కొండంత అండగా నిలిచిన కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తామని, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఉప్పల్ ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



## జనసేన తెలంగాణ ప్రచార కార్యదర్శిగా ములుకుంట్ల సాగర్

తెలంగాణ రాష్ట్రాన్నికి జనసేన పార్టీ నుంచి ప్రచార కార్యదర్శిగా ప్రముఖ నటుడు ములుకుంట్ల సాగర్ ను పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సాగర్ మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి ప్రచార కమిటీకి కార్యదర్శిగా నియమించినందుకు ఆయన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పోటీ చేయబోతున్న స్థానాల్లో మరో రెండు మూడు రోజుల్లో ప్రచారానికి సంబంధించి పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో బిజెపి నేతలు జనసేన నేతలని సమన్వయం చేసుకుంటూ ప్రచార నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల్లో బిజెపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టోగా బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు వెళ్తామని అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఆంధ్రాలో కొనసాగుతుందని తెలంగాణ ఎన్నికల్లో కూడా ఆయన ప్రచారం జరుగుతుందా లేదా అనేది మరో రెండు మూడు రోజుల్లో పార్టీ నేతలతో చర్చించిన తర్వాత ఆయా తేదీలను ప్రకటిస్తామని అన్నారు. తెలంగాణలో తమ పార్టీ ప్రాథమిక దశలో ఉందని ఈ దశలో తాము బిజెపితో కలిసి పోటి చేస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గం లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రశ్నిస్తామని అన్నారు పెద్ద ఎత్తున యుతను జాగృతం చేస్తామని తెలిపారు.

# మెదక్ లో పద్మదేవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం...

**బ్రహ్మరథం పట్టిన ప్రజలు..**
**అడుగడుగున ఆత్మీయ పలకరింపులు**
**పద్మక్క వైపే అంటన్న ప్రజలు...**

తెలంగాణవీణ, మెదక్ ; గప్పుడు ఎట్లుండే మన మెదక్ పట్నం... ఇప్పుడు ఎట్లాయింది మన మెదక్ పట్నం... పదేళ్ల క్రితం... పల్లెలను తలపించే రోడ్లు... రోడ్లపై ప్రవహించే మురుగునీరు... అడుగేస్తే అడుగు తీయలేని అంతర్గత రోడ్ల పరిస్థితి ఉండేది. మొదటిసారి మెదక్ ఎమ్మెల్యేగా పద్మా దేవేందర్ రెడ్డి గెలిచిన తర్వాత మెదక్ అభివృద్ధి వైపు అడుగులు వేయడం ప్రారంభించింది. రెండోసారి గెలిచిన తర్వాత మహానగరాలను సరి సమానంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మెదక్ పట్టణం లోని అంతర్గత రహదారులు సీసీ రోడ్లు గా మారాయి, మురుగు కాలువల నిర్మాణం పూర్తయ్యాయి. ప్రధాన రహదారి విస్తరణతో పాటు పచ్చదనానికి ప్రాధాన్యత నిస్తూ డివైడర్ మధ్యలో, రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. పట్టణంలోని పార్కులని ప్రజలకు అందుబాటులో వచ్చేలా పనులు చేపట్టారు. పట్టణ ప్రజలకు రైల్వే సౌకర్యాన్ని కల్పించారు. మరెన్నో అభివృద్ధి పనులు చేపడుతూ పట్టణాన్ని అభివృద్ధి దిశలో తీసుకు వెళ్తున్నారు.

**పట్టణంలో ఆత్మీయ పలకరింపులు**

బిఆర్ఎస్ అభ్యర్థిగా శాసనసభ ఎన్నికల్లో మూడోసారి




పోటీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గారికి మెదక్ పట్టణంలో ప్రజల నుంచి చక్కటి స్పందన లభిస్తుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పద్మా దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని 20,21,22,23 తదితర వార్డుల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు 'పద్మక్క వచ్చావా' అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ 'మళ్లీ నీవే గెలవాలి, మెదక్ మరింత అభివృద్ధి చెందాలి'. అంటూ ఆడబిడ్డగా తమ ఇళ్లలోకి తీసుకెళ్లి పసుపు, కుంకుమ అందచేశారు. ఓ హోటల్ లో పూరీలు వేసి, బట్టలు ఇస్త్రీ చేసి, కుట్టు మిషన్ పై బట్టలు కుడుతూ ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే కుల వృత్తులపై ఆధారపడి జీవించేవారి బతుకులు మెరుగయ్యాయని చెప్పారు.10 ఏళ్ల క్రితం మెదక్ అభివృద్ధి లో యేస్థితిలో ఉందో ? ప్రస్తుతం ఏవిధంగా అభివృద్ధి చెందిందో గుర్తించి తనకు ఓటేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ముందుగా పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో పద్మా దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు లక్ష్మినారాయణ గౌడ్, నిర్మల, చందన సుమన్, కృష్ణారెడ్డి నాయకులు చంద్రకళ, రాగి అశోక్, కృష్ణ, మధుసూదన్ రావు, ప్రభు రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అభివృది కొనసాగాలంటే మరో సారి అవకాశం కల్పించండి

**- పద్మారావు గౌడ్**
**సికింద్రాబాద్ నియోజకవర్గంలో జోరుగా ప్రచారం...**
**బీఆర్ఎస్ లోకి వలసలు...**

తెలంగాణవీణ,సికింద్రాబాద్ : సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో పదేళ్ళ కాలంలో కనీ వినీ ఎరుగని రీతిలో ప్రారంభించిన అభివృది పనులన్నీ సాఫీగా కొనసాగేందుకు మరోసారి అవకాశం కల్పించాలని సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలను నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా శుక్రవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ రాసురి సునీత తో కలిసి విస్తృతంగా పర్యటించారు. దూద్ బావి, చింత బావి, టీ ఆర్ నగర్, పార్థి బస్తి, హమాలి బస్తి, 8 నెంబరు గల్లి, చిలకలగుడా తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. అన్ని బస్తీలు, కాలనీల్లో జనం పద్మారావుకు నీరాజనాలు పలికి ఘనంగా స్వాగతం పలికి ఎన్నికల్లో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తోందని తెలిపారు. పేదలకు భారం కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పదకలెన్నో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆసరా పింఛన్ల తో అసహాయులకు ఉరట లభిస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తాము వ్యక్తిగతంగా సైతం నిరంతరం తమ వంతు సేవలను ప్రజకలు అందిస్తున్నామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా పేద, మధ్య తరగతుల వారు




లబ్ది పొందారని, రికార్డు స్థాయిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించామన్నారు. గడిచిన యాభైఏళ్లలో చేపట్టని అభివృద్ధిని పదేళ్ళలో చేపట్టామని, హామీలు ఇవ్వని పనులను కూడా చేపట్టామన్నారు. మేట్టుగూడ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. యువజన సర్వీసుల శాఖను సికింద్రాబాద్ అభివృధికి వినియోగించుకొని సెట్విన్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు జాబ్ మేళా లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీత రమేష్ తో పాటి కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి, కంది శైలజ లతో పాటు బీఆర్ ఎస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాదయాత్రలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు....

**పద్మారావు గౌడ్ నేతృత్వంలో బీఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్న నోముల ప్రకాశ్ రావు**
**పార్టీ కండువాలతో సాదరంగా స్వాగతం పలికిన కేటీఆర్**

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ లో రోడ్ షో నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్సాహ పరచేందుకు ప్రయత్నించి 24 గంటలు గడవక ముందే శుక్రవారం సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య నేతలందరూ మూకుమ్మడిగా బీ ఆర్ ఎస్ లో చేరారు. పార్టీని వీడిన వారిలో సీనియర్ నాయకుడు నోముల ప్రకాశ్ రావు తో పాటు సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ కమిటి అధ్యక్షుడు జగదీశ్వర్, బీ బ్లాక్ కమిటి అధ్యక్షుడు ప్రవీణ్ లాల్ కూడా ఉన్నారు. తోలుత డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నోముల ప్రకాశ్ రావు ఆహ్వానం మేరకు సితాఫలమండీ లో ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడే జగదేశ్వర్, ప్రవీణ్ లాల్ లతో పాటు సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ లో ఏక పక్ష విధానాలు, అప్రజాస్వామిక పద్ధతులతో విసిగి పోయామని, కెసిఆర్ నాయకత్వంలో బీ ఆర్ ఎస్ ను బలపరచాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. సికింద్రాబాద్ లో పద్మారావు గౌడ్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యకర్తలతో సానిహిత్యం పట్ల ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. వెంటనే పద్మారావు గౌడ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. సికింద్రాబాద్ లో తమ పార్టీ విధానాలు, తమ వ్యక్తిగత వ్యవహార శైలితో వివిధ పార్టీల నాయకులు, తటస్తులు కూడా మద్దతు తెలుపుతున్నారని పద్మారావు గౌడ్ తెలిపారు. ఎన్నికల్లో పద్మారావు విజయానికి బేషరతుగా కృషి చేస్తామని నోముల ప్రకాశ్ రావు, జగదీశ్వర్, సురేష్ లాల్ తదితరులు పేర్కొన్నారు. పార్టీ లో చేరిన వారిలో సందీప్, వెంకట్ సాయి కుమార్, అడ్వకేట్ సునీల్, జలంధర్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు






## బీఎస్పీలో చేరిన నీలం మధు ముదిరాజ్

**పటాన్ చేరువు బీఎస్పీ అభ్యర్థిగా ప్రకటించిన డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**
**నేడు నామినేషన్ దాఖలు**

తెలంగాణవీణ , పటాణచేఋ ;బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పటాన్ చెరు బీఎస్పీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ ను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ నీలం మధు ముదిరాజ్ ఆ పార్టీకి రాజీనామా చేసి నేడు బీఎస్పీలో చేరారు. బీఎస్పీ బీఫామ్ తో నేడు బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు.




## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే...

**ఎమ్మెల్యే మైనంపల్లి, ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి**
**న్యాయవాదుల సంక్షేమానికి కృషి**

తెలంగాణవీణ , కాప్రా ; తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాజస్థాన్ తరహాలో న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అడ్వకేట్లు శుక్రవారం ఏఎస్ రావు నగర్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బార్ సోసియేషన్ కు సొంత భవనాన్ని నిర్మించేందుకు చొరవ తీసుకుంటామనీ, న్యాయవాదులంతా కాంగ్రెస్ కు మద్దతు కోరారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమ్మో కివీసా.. అయితే సెమీస్ సవాలే?



వరుసగా ఐదోసారి సెమీఫైనల్స్ కు.. మొత్తం 13 ప్రపంచ కప్ లలో 8 సార్లు సెమీఫైనల్స్ కు.. గత రెండు ప్రపంచ కప్ లలోనూ రన్నరప్.. ఇదీ ఆ జట్టు రికార్డు. ద్వైపాక్షిక సిరీస్ లలో ఎలా ఆడినా.. ఐసీసీ టోర్నీల్లో అత్యంత నిలకడ.. అందులోనూ భారత్ వంటి జట్టు ఎదురైతే మరింత పట్టుదల.. ఈ రికార్డును బట్టే ఆ జట్టేదే తేలిగ్గా చెప్పేయొచ్చు. ఇక టీమిండియాను ఇప్పటికే పలుసార్లు ఆ జట్టు నాకౌట్ చేసింది. ఇక కప్ మనదే అనుకుంటున్న దశలో దెబ్బకొట్టింది. అలాంటి జట్టుతో ప్రపంచ కప్ లో టీమిండియా మరోసారి సెమీఫైనల్ ఆడబోతోంది.

**నాటి సెమీఫైనల్ గుర్తుందిగా?**

ఇంగ్లండ్ లో జరిగిన 2019 ప్రపంచ కప్ లో టీమిండియా లీగ్ దశను అద్భుతంగా ముగించింది. ఇంగ్లండ్ మినహా అన్ని జట్లపైనా గెలిచింది. సెమీఫైనల్స్ లో మాత్రం దెబ్బపడింది. ఫైనల్ కు చేరడం ఖాయం అనుకున్న సమయంలో మన జట్టును న్యూజిలాండ్ ఓడించింది. వాస్తవానికి అప్పటికి భారత జట్టు ఉన్న ఫామ్ ప్రకారం.. న్యూజిలాండ్ ను తేలిగ్గా ఓడించాలి. మ్యాచ్ అలానే మొదలైంది కూడా. వర్షం కారణంగా నిలిచిపోయిన మ్యాచ్ మరుసటి రోజు కొనసాగింది. తొలుత న్యూజిలాండ్ 239 పరుగుల మోస్తరు స్కోరు మాత్రమే చేయగలిగింది.



## .ఆ విషయంలో స్పష్టత ఉంది... జడేజా

ఆసక్తికర వ్యాఖ్యలు!
ఇందులో భాగంగా ప్రధానంగా రవీంద్ర జడేజా ఆల్ రౌండర్ ఫెర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉందనే ప్రశంసలు పొందుతుంది.ఆ విషయంలో స్పష్టత ఉంది... జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు!ఈ వన్డే ప్రపంచకప్ లో టీం ఇండియా అన్ని విభాగాల్లోనూ అత్యంత స్ట్రాంగ్ గా కనిపిస్తున్న సంగతి తెలిసిందే. అటు బలమైన బ్యాంటింగ్ ఆర్డర్, బుల్లెట్ లాంతి బంతులు వేసే సీం త్రయం, మాయచేస్తున్న స్పిన్ ద్వయం వెరసి బ్యాంటింగ్, బౌలింగ్ విభాగాల్లో అన్ని టీం ల మీదా పూర్తి పట్టు సాధిస్తుంది. ఈ సమయంలో ఫీల్డింగ్ విభాంగంలో కూడా టీం ఇండియా ప్లేయర్లు తగ్గడం లేదు. ఇందులో భాగంగా ప్రధానంగా రవీంద్ర జడేజా ఆల్ రౌండర్ ఫెర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉందనే ప్రశంసలు పొందుతుంది.

అవును... 2011 వరల్డ్ కప్ లో నాటి ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ నిర్వర్తించిన బాధ్యతలను ఈ ప్రపంచకప్ లో రవీంద్ర జడేజా నిర్వర్తిస్తున్నాడు. అవకాశం వచ్చినప్పుడు, అవసరమైనప్పుడు కచ్చితంగా పరుగులు చేస్తున్నాడు.. ఆఫ్ స్పిన్ మాయాజాలతో వికెట్స్ తీస్తున్నాడు. ఇదే సమయంలో ఫీల్డింగ్ లోనూ తనదైన విన్యాసాలతో పరుగులను అడ్డుకొంటూ, కళ్లు చెదిరే క్యాచ్ లు పడుతూ.. సరైన ఆల్ రౌండర్ అనిపించుకుంటున్నాడు.ఈ క్రమంలో తాజాగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో బాల్ తో మరోసారి మెరిశాడు జడేజా. ఇందులో భాగంగా.. ఏకంగా 5 వికెట్స్ పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో... ఇప్పటివరకు ఈ ప్రపంచకప్ లో 110 పరుగులు, 14 వికెట్లు తీసినట్లయ్యింది.

## టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ ది పెద్ద గాయమే? 2023లో ఆడడు

**టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ విషయంలో ఈ స్థాయిలో కాకున్నప్పటికీ, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇలాంటి గందరగోళమే రేపిందనేది తెలుస్తోంది.**

ఆటగాళ్ల గాయాల విషయంలో క్రికెట్ బోర్డులు కొన్నిసార్లు నిజాలు చెప్పడం లేదా? అనిపిస్తుంటుంది. ఈ సంగతి అన్ని దేశాల బోర్డులకూ వర్తిస్తుంది. గాయం తీవ్రతను అంచనా వేయకపోవడం.. గాయం తగ్గకుండానే ఎంపిక చేయడం.. తుది జట్టులోనూ చోటు కల్పించడం.. ఇలా ఎన్నో పొరపాట్లు చేస్తుంటాయి. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ విషయంలో ఈ స్థాయిలో కాకున్నప్పటికీ, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇలాంటి గందరగోళమే రేపిందనేది తెలుస్తోంది.

**అతడు అత్యంత కీలకం**

టీమిండియాలో ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఎంత కీలక ఆటగాడో అందరికీ తెలిసిందే. అతడి ఫీల్డింగ్, లోయరార్డర్ లో బ్యాటింగ్, మూడో పేసర్ అందించే సేవలు అన్నీ కీలకమే. అయితే , ఈ ప్రపంచ కప్ హార్దిక్ కు కలిసిరాలేదు. కేవలం మూడు మ్యాచ్ లు మాత్రమే ఆడగలిగాడు. బంగ్లాదేశ్ తో మ్యాచ్ లో బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. బంతిని డెలివరీ చేసిన తర్వాత ఫాలో త్రూలో కిందపడ్డాడు. పూర్తి భారం ఎడమ కాలిపై పడడంతో హార్దిక్ మరిక బౌలింగ్ చేయలేపోయాడు. ఆ తర్వాత మ్యాచ్ మొత్తానికే దూరమయ్యాడు. మొదట రెండు మ్యాచ్ లు అని.. మూడు మ్యాచ్ లని చెప్పినప్పటికీ అతడి గాయం తీవ్రతతో పునరాగమనం సాధ్యంకాదని స్పష్టమైంది. కానీ, క్రికెట్ బోర్డు మాత్రం హార్దిక్ పాండ్యా సెమీ ఫైనల్స్ నుంచి జట్టుకు అందుబాటులో ఉంటాడంటూ ప్రకటనలు ఇచ్చింది. తీరా చూస్తే హార్దిక్ ప్రపంచ కప్ టోర్నీకే దూరమయ్యాడు. అతడి స్థానంలో పేసర్ ప్రసిద్ధ్ క్రిష్ణను ఎంపిక చేశారు.

**ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ కూ లేడు**

ప్రపంచ కప్ ఫైనల్స్ ఈ నెల 19వ తేదీతో ముగియనుంది. ఆ వెంటనే నాలుగు రోజులకు ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ జరగనుంది. దీనికోసం ఈ నెల 15న భారత్ ఆడనున్న మొదటి సెమీఫైనల్స్ ముగిసిన అనంతరం జట్టును ప్రకటించనున్నారు.



## నపుంశక పురుషుల చేష్టలపై చిన్మయి సంచలనం!

అదంతా గతం అనుకుంటే సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ఉండే చిన్మయి తాజాగా మరోసారి సంచలన వ్యాఖ్యలతో అందరి దృష్టిని ఆకర్షించారునపుంశక పురుషుల చేష్టలపై చిన్మయి సంచలనం!
#మీటూ ఉద్యమ వేదికగా గాయని కం డబ్బింగ్ ఆర్టిస్ట్ చిన్మయి శ్రీపాద సంచలనాల గురించి తెలిసిందే. సీనియర్ లిరిసిస్ట్ వైరముత్తు తనను వేధించాడని బహిరంగంగా ఆరోపించి పెను సంచలనంగా మారారు. ఆ తర్వాత దానిపై చాలా విచారణలు సాగాయి.. కానీ వైరముత్తుకు ఎలాంటి శిక్ష పడకపోవడంతో చిన్మయి తనకు న్యాయం జరగలేదని కూడా వాపోయారు.అదంతా గతం అనుకుంటే సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ఉండే చిన్మయి తాజాగా మరోసారి సంచలన వ్యాఖ్యలతో అందరి దృష్టిని ఆకర్షించారు. చిన్మయి ఈసారి నపుంశక (హిజ్రా) కమ్యూనిటీ (ఎల్.జి.బి.టి.క్యూ) కి చెందిన మగాళ్ల గురించి ఇన్ స్టాలో ఘాటైన కామెంట్లు చేసింది.ఒక మహిళ చెప్పింది. తన భర్త అక్రమసంబంధం కలిగి ఉన్నాడని.. భార్య గర్భవతి కాబట్టి వేరొకరితో సెక్స్ చట్టబద్ధం చేసిందిట ఆమె ఫ్యామిలీ. వ్యక్తి చెప్పిన విషయం వినడానికే షాకింగ్ గా ఉంది.. అని రాసారు. "LGBTQ పురుషులతో సంబంధాన్ని కలిగి ఉండటానికి మహిళలను వివాహం చేసుకున్న వందలాది మంది పురుషులు డేటింగ్ యాప్‌లలో ఉన్నారు. ఇది ఎప్పటికీ మోసం. చాలా మంది పురుషులు తమ కోసం ఇంత అద్భుతమైన విభిన్న నియమాలను ఎలా కలిగి ఉన్నారో ఆశ్చర్యంగా ఉంది" అని చిన్మయి ఇన్ స్టాలో రాసారు.దీనికి ఒక హిజ్రా నుంచి రిప్లయ్ కూడా వచ్చింది. అతడి ప్రకారం.."ఒక విచిత్ర వ్యక్తిగా, నేను దీనితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. డేటింగ్ యాప్‌లలో చాలా మంది వివాహిత పురుషులు ఉన్నారు. వారు దానిని మోసం అని ఎప్పుడూ భావించరు. అంకుల్స్ చాట్‌లలో అసభ్యకరంగా మాట్లాడటం తప్పు అని నేను వారికి చెబుతాను.



## స్పాట్ లైట్ లో అలయా హాట్ ట్రీట్!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ అలయ ఎఫ్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పని లేదు. అందాల ఆరబోతలో తనదైన మార్క్ వేస్తుందిస్పాట్ లైట్ లో అలయా హాట్ ట్రీట్!బాలీవుడ్ యంగ్ బ్యూటీ అలయ ఎఫ్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పని లేదు. అందాల ఆరబోతలో తనదైన మార్క్ వేస్తుంది. ఎప్పటికప్పుడు ఫ్యాషన్ ఎంపికల్లోనూ చూపరులను ఆకట్టుకుంటుంది. డిజైనర్స్ దుస్తుల్లో ఎలా ప్రోజెక్ట్ చేసుకోవాలో పక్కాగా తెలిసిన బ్యూటీ. నలుగురిలా కాకుండా నాకో స్టైల్ అంటూ ఉందని ఎప్పటికప్పుడు రుజువు చేస్తుంటుంది.తాజాగా మరో హాట్ పిక్ తో అంతర్జాలంలోకి ఎక్కేసింది. ఇదిగో ఇక్కడి లా స్టాట్ లైట్ లో నలుపు వర్ణం డిజైనర్ లో సెగలు పుట్టించే పిక్ తో ఇన్ స్టాని షేక్ చేస్తుంది. ఎద అందాల ఆరబోతలో నాకెవ్వరు సాటి అనిపించింది. షోల్డర్ లెస్ ఔట్ ఫిట్ లో వావ్ అనిపిస్తుంది. సొగసరి కిల్లర్ లుక్ కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. బ్యాక్ గ్రౌండ్ అండ్ అండర్ లోకేషన్...చందమామని తలపించే డిజైన్ అమ్మడిని మరింత అందంగా ఫోకస్ చేస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు తమదైన శైలిలో హాట్ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు





## మతి చెడే ట్రీటిచ్చిన స్టార్ క్రికెటర్ వైఫ్

ప్రపంచకప్ 2023 క్రికెట్‌ని ఆస్వాధిస్తున్న వారికి ఆథియా శెట్టి పరిచయం అవసరం లేదు. ఇండియా ఆడే ప్రతి మ్యాచ్ లో ఈ అమ్మడు సందడి చేస్తోంది. టీమిండియా ట్యాలెంటెడ్ బ్యాట్స్‌మన్ కె.ఎల్.రాహుల్ ని పెళ్లాడిన గడుసరిగా ఆథియా శెట్టికి గుర్తింపు ఉంది. ఆరంభం మోడలింగ్ చేసి, అటుపై బాలీవుడ్ లో కొన్ని సినిమాల్లో నటించిన ఈ బ్యూటీ కెరీర్ ఆశించినంతగా వెలగలేదు. అదే క్రమంలో టీమిండియా క్రికెటర్ కె.ఎల్.రాహుల్ తో ప్రేమాయణం స్టోరీలు మీడియాలో సంచలనంగా మారాయి. ఇంతకుముందే పెద్దల అంగీకారంతో ఈ జంట వివాహం అయింది. ఇప్పుడు ఆథియా శెట్టి వరల్డ్ కప్ మ్యాచ్ ల వీక్షణతో అందరి దృష్టిలో పడుతోంది. హబ్బీ రాహుల్ చెలరేగి బౌండరీలు తరలిస్తుంటే ఆడిటోరియంలో ఆథియా ఆనందోత్సాహాలు కెమెరా కంటికి చిక్కుతున్నాయి. ఆ ఫోటోలు ఇప్పటికే వైరల్ అయ్యాయి. గుంటూరు కారం మసాలా ఘాటు బాగానే ఉంది..! ఇక ఆథియా శెట్టి బాలీవుడ్ లో అరుదైన ఫ్యాషనిస్టాగా గుర్తింపు తెచ్చుకుంది. యూనిక్ స్టైల్ ఫ్యాషన్ సెన్స్ తో ఈ బ్యూటీ ఇప్పటికే భారీ ఫాలోయింగ్ ని సంపాదించింది. గాంభీర్యం - గ్లామర్‌ను నైపుణ్యంగా మిళితం చేసి అరుదైన ఫ్యాషన్ సెన్స్ తో ఆకట్టుకుంటోంది అథియా శెట్టి. ఇటీవల గ్రాజియా మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన ఈ బ్యూటీ అద్భుతమైన వ్యక్తిత్వం విభిన్నమైన శైలితో మైమరిపించింది. అథియా శెట్టి లేటెస్ట్ గ్రాజియా కవర్ షూట్ ఒక విజువల్ ఫీస్ట్. ఇందులో తనదైన ప్రత్యేకమైన శైలిని అద్భుతంగా ఆవిష్కరించింది ఆథియా. ఎంతో విశ్వాసంతో ప్రశాంతంగా కవర్ షూట్ లో పాల్గొంది ఈ బ్యూటీ. అథియా తన అద్భుతమైన కోచర్ వస్త్రధారణతో ఆకట్టుకుంది. ఇక ఈ ఫోటోషూట్ లో అథియా శెట్టి ప్రకాశవంతమైన బంగారు రంగు దుస్తులలో మెరుపులు మెరిపించింది.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
శనివారం 11, 11, 2023

# తెలంగాణ పాలిటిక్స్ 2023



## బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి...

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్ రెడ్డి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లోకి**
**పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్**




తెలంగాణవీణ, మెదక్ ; మెదక్ నియోజక వర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలోపార్టీలో చేరారు. ఈ సంధ్బంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ప్రభుత్వ ఉద్యోగనికి రాజీనామా చేసి నాగుగేళ్లు నియోజక వర్గంలో బీజేపీ బలోపేతానికి యెనలేని కృషి చేసినా, పార్టీ తీరని అన్యాయం చేసిందని వాపోయారు, పార్టీలో కష్టపడ్డ వారికి కాకుండా ప్యారాష్యుట్ లకే టికెట్లు లభిస్తున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టాన నిర్ణయానికి మనస్థాపానికి గురై సభ్యత్వానికి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఏ పని అప్పజెప్పిన శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.ఆయన వెంట సుమారుగా వందమందికి పైగా పార్టీలో చేరారు. నియోజక వర్గ ఇంచార్జీ కంట రెడ్డి తిరుపతి రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పొందేలా లక్ష్మణ్, కొండల్ రెడ్డి,వెంకట్రెడ్డి రమేష్ గుప్తా ఇతరులు పాల్గొన్నారు.

## అవినీతి బీఆర్ఎస్, మతోన్మాద
# బీజేపీలను ఓడించండి

- సీపీఐ




తెలంగాణవీణ, కాప్రా ; అవినీతి బీఆర్ఎస్,మతోన్మాద బిజెపిలను రానున్న ఎన్నికల్లో ఓడించి, కాంగ్రెస్ ను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్ లో మేడ్చల్ జిల్లా పార్టీ కౌన్సిల్ సమావేశం ఎస్. శంకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు పర్చడంలో విఫలమైందని విమర్శించారు. పేదలకు, రెండు పడకల ఇండ్ల స్థలాలు, దళిత బంధు,బీసీ బంధు ఇస్తామని వాటిని అమలుపర్చటంలో విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగి విద్యార్థులు నిరాశ నిస్పహలకు లోనవుతున్నారన్నారు. మరోపక్క బీజేపీ దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ దేశంలో ఘర్షణలు సృష్టిస్తుందని అన్నారు. దేశంలో కుల గణనను చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్ఎస్, బిజెపిలను ఓడించాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి డి.జి. సాయిలు గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసఫ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, హరినాధ్ రావు, కిషన్,లక్ష్మి, వెంకట్ రెడ్డి, స్వామి,కె. ధర్మేంద్ర,.. డీహెచ్ పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏసురత్నం, జిల్లా కౌన్సిల్ సభ్యులురామ్ నారాయణ, కె. జయచంద్ర, లొట్టి ఈశ్వర్, లక్ష్మీ నారాయణ, నిమ్మల నర్సింహా, ప్రమీల, మాధవి, యాదయ్య,కృష్ణ, బాలరాజు, టి.సత్య ప్రసాద్,సహదేవ్, శ్రీనివాస్, యాదగిరి, జంగయ్య, స్వరూప,నరేంద్ర ప్రసాద్,లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## వేములవాడ
## బీజేపీలో బిగ్ ట్విస్ట్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఎంపికలో షాకింగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. వేములవాడ బిజెపి అభ్యర్థిగా తులా ఉమని ప్రకటించిన అధిష్టానం తాజాగా చెన్నమనేని వికాస్ రావుకు టికెట్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా చెన్నమనేని వికాస్ రావు పేరును అధిష్టానం కొద్దిసేపటి క్రితం ప్రకటించింది. కాగా వేములవాడ బిజెపి అభ్యర్థిగా తుల ఉమను ఇప్పటికే అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే, కాగా నిన్న తుల ఉమా తరపున, ఆమె అనుచరులు నిన్న నామినేషన్ దాఖలు చేశారుఈరోజు తుల ఉమా నామినేషన్ వేశారు. తులా ఉమనే అభ్యర్థి అని ప్రచారం జరుగుతున్న వేళ ఊహించని విధంగా షాక్ ఇస్తూ ప్రస్తుతం తుల ఉమా స్థానంలో చెన్నమనేని వికాస్ రావుకు టికెట్ కేటాయిస్తూ
అధిష్టానం నిర్ణయం తీసుకోవడం శ్రేణుల మధ్య గందరగోళానికి కారణంగా మారింది. తాజా ప్రకటనతో వేములవాడ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు చెన్నమనేని వికాస్ రావు వేములవాడ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేయనున్నారు.

## జనసేన మద్దతుతో మల్కాజిగిరి
## బీజేపీ అభ్యర్థి రామచంద్రా రావు నామినేషన్ దాఖలు




తెలంగాణవీణ , మల్కాజిగిరి ; మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థిగా ఎన్ . రాంచందర్ రావు నామినేషన్ దఖాలు చేశారు. ఆనంద్ బాగ్ చౌరస్తాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. అదిష్టానం ఆదేశాల మేరకు ఎన్నికల బరిలో బలంగా ఆత్మవిశ్వాసంతో దిగుతున్నానన్నారు. మల్కాజిగిరి గడ్డపై ఈ సారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ప్రజలు, కార్యకర్తల కోరికపై బిజెపి నుండి ఎన్నికల బరిలో దిగానని తెలిపారు. మల్కాజిగిరిలో శాంతి, అభివృద్ధి కరువైందనీ, వాటి కోసం పోరాడుతానని రామచందర్ రావు అన్నారు. నామినేషన్ వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ, టీంసాయి, ఆర్కే శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## అబద్దాల ప్రచారం మానుకోవాలి...

**మెదక్ లోనే 18 కార్యాలయాలు**
**కాంగ్రెస్ నాయకులారా చర్చకు సిద్ధమేనా - చంద్రపాల్**



తెలంగాణవీణ, మెదక్ ; కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో లబ్దిపొందేదుకు మెదక్ లోనుంచి కార్యాలయాలు సిద్దిపేట కు తరలిపోయాయని అబద్ధం ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మెదక్ మునిసిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. శుక్రవారం మెదక్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మెదక్ నుంచి 18 కార్యాలయాలు తరలిపోయాయన్ని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్న నేపథ్యంలో శుక్రవారం బిఆర్ ఎస్ నాయకులు కార్యాలయాలు తరలిపోలేదని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు కళ్ళు ఉంటే మెదక్ పట్టణంలో 18 కార్యాలయాలు వెళ్లి చూడాలని అన్నారు. పట్టణం లో కార్యాలయాలు వివరాలు కరపత్రంలో పొందుపరచినట్లు చెప్పారు. మెదక్ ప్రజలు అమాయకులు కాదని, కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధం ప్రచారాలు నమ్మరని పేర్కొన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత నివ్వడంతో ప్రజలందరూ మా పార్టీ వైపే ఉన్నారిని వివరించారు. దీంతో మెదక్ లో ఓటమి పాలు అవుతామని నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు అబద్ధం ప్రచారానికి తెర లేపిందని చెప్పారు. మెదక్ నుంచి కార్యాలయాలు తరలిపోలేదని ఈ అంశంపై చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు .

# ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ కుదుపు







**బిఆర్ఎస్ లో చేరిన సీనియర్ నేతలు జిల్లా కాంగ్రేస్ ప్రముఖులు**
**అధినేత సిఎం కేసీఆర్ సమక్షంలో...**
**బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్.**

ఖమ్మం, తెలంగాణ వీణ : పీసీసీ అధ్యక్షునికి అత్యంత సన్నిహితుడు, విద్యార్థినేతగా పేరున్న కూటూరి మానవతారాయ్ ఇంకా పలువురు ప్రముఖులు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు సీనియర్ కాంగ్రేస్ నేతలు శుక్రవారం నాడు బిఆర్ఎస్ అధినేత సిఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ జెండాలను కప్పి పార్టీలోకి అధినేత ఆహ్వానించారు. వీరిలో సీనియర్ కాంగ్రేస్ నాయకుడు మాజీ మంత్రి పీసిసి ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్., తెలంగాణ ఉద్యమ విద్యార్థినేత ప్రస్థుత పీసీసి ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్., టీపీసీసి ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ, సీనియర్ రాజకీయ నేత వూకె అబ్బయ్య దంపతులు.,డా. రామచంద్రు నాయక్., వారితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

